పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 152 | మంగళవారం 17-3-2026 | పేజీలు 12 | వెల 5/-



# మూసీ సుందరీకరణతో నయా హైదరాబాద్

- క్యూర్, ప్యూర్, రేర్ జోన్లతో వేగంగా అభివృద్ధి..
- సంస్కరణలతో ప్రజలకు విస్తృత అవకాశాలు
- వరల్డ్ గ్లోబల్ హబ్‌గా కోర్ అర్బన్ రీజియన్
- జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో క్యూర్ చట్టం
- రూ.4,903 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్లు
- అసెంబ్లీలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగం
- సీఎం, మంత్రుల కితాబు.. బీఆర్ఎస్ నిరసన



**హైదరాబాద్, మార్చి 16 మీడియా టుడే**
'తెలంగాణ రాష్ట్రం చారిత్రక మార్పు దిశగా అడుగులేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్.. కేవలం ఆర్థిక కేటాయింపుల కోసమే కాదు. అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన భవిష్యత్తు తెలంగాణ నిర్మాణానికి మార్గదర్శనం. రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలను తీర్చేందుకు.. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే రోడ్ మ్యాప్' అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వెల్లడించారు. ఆవిష్కరణల్లో అగ్రగామిగా, బలహీన వర్గాలకు భరోసాగా, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే తెలంగాణను నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఉభయసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గవర్నర్ మాట్లాడుతున్న సమయంలో నిరసన తెలుపుతూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయగా... ప్రసంగాన్ని సమర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంచుకునే ప్రతి పాలసీ, అమలు చేస్తున్న ప్రతి సంస్కరణ ఈ ప్రాంత ప్రజలకు విస్తృత అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్–2047విజన్‌కు అనుగుణంగా తెలంగాణ రైజింగ్–2047 విజన్‌ను ప్రభుత్వం రూపొందించిందని పేర్కొన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను రూపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

మిగతా 10లో...

# అమరజీవి స్ఫూర్తితో అమరావతి

## ఆయన ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు

- రైతుల త్యాగంతో రాజధానికి 33 వేల ఎకరాలు
- పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే రైతులు పోరాడి రాజధానిని నిలబెట్టుకున్నారు
- 58 అడుగుల 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'
- ఆవిష్కరణ సభలో సీఎం చంద్రబాబు



**గుంటూరు, మార్చి 16 మీడియా టుడే**
అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే అమరావతి రాజధాని కొనసాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిని లేకుండా చేయాలని చూసిన నాటి వైసీపీ పాలకులపై రైతులు అమరజీవి స్ఫూర్తితో పోరాడి నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. సోమవారం అమరావతి రాజధానిలోని శాఖమూరులో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫై?స(త్యాగ శిల్పం)ను సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగానికి, అమరావతి రైతుల త్యాగానికి మధ్య సారూప్యత ఉందన్నారు.

మిగతా 10లో...

# రాజ్యసభలో ఎల్‌పీజీ రగడ!

**మీరు గ్యాస్ కొరత సృష్టించారు.. కాదు, మీరే అరాచకం సృష్టిస్తున్నారు**

**ఖర్గే వర్సెస్ నడ్డా మాటల మంటలు**

**న్యూఢిల్లీ, మార్చి 16: మీడియా టుడే**
దేశంలో ఎల్‌పీజీ కొరత వ్యవహారం రాజ్యసభలో అధికార, విపక్షాల మధ్య మాటల మంటలు రేపింది. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోని కారణంగానే దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని రాజ్యసభలో విపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీనికి కేంద్రమే బాధ్యత వహించాలన్నారు. అయితే.. ఈ వ్యాఖ్యలను తప్పుబట్టిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా.. రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీనే దేశంలో అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఎదురుదాడి చేశారు. సోమవారం జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తిన ఖర్గే.. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం, దాని ప్రభావం గురించి తెలిసి కూడా ఎల్‌పీజీ విషయంలో కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టలేదని విమర్శించారు. పశ్చిమాసియాలో నెలకొన్న



పరిస్థితులను ముందుగానే అంచనావేసి.. ప్రణాళిక ప్రకారం వ్యవహరించి ఉంటే వంటగ్యాస్ కొరత సమస్య వచ్చేది కాదన్నారు. ఈ ప్రభావం దేశంలోని అన్ని రంగాలపైనా పడిందన్నారు. చిరు వ్యాపారులు, చిన్నపాటి హోటళ్లు నిర్వహించుకునేవారు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామూహిక వంటల నుంచి అయోధ్య ఆలయంలో భక్తులకు పెట్టే అన్న ప్రసాదాల(రామ్ రసోయి) వరకు అన్నీ మూతబడ్డాయన్నారు. సిలిండర్ల బుకింగ్‌కు నిరీక్షణ సమయాన్ని పెంచడం కూడా ప్యానిక్ బుకింగ్‌కు దారితీసిందని ఖర్గే అన్నారు.

# ట్రంప్‌కు నాటో షాక్..



**లండన్, మార్చి16: మీడియా టుడే**
"హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేయడం వల్ల ఇబ్బందిపడే దేశాలన్నీ.. నౌకల రవాణాకు ఆ మార్గం తెరిచే ఉంచేందుకు తమ నౌకాదళాలను పంపాలి. ప్రపంచ శాంతి భద్రతల కోసం అందరం కలిసికట్టుగా ఈ పని చేద్దాం" అంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు అమెరికా మిత్రదేశాలే నిష్కర్షగా 'నో' చెప్పేశాయి. చైనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, యూకే.. తదితర దేశాలు హోర్ముజ్ జలసంధి వద్దకు తమ తమ యుద్ధనౌకలను పంపుతాయని ఆయన ఆశించగా.. వాటిలో ఒక్క దక్షిణ కొరియా మాత్రమే ఆయన ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు తెలిపింది. మిగతా దేశాలేవీ సానుకూలంగా స్పందించలేదు. తమకు ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏదీ లేదని జపాన్ ప్రధాని టకైచీ ఆ దేశ పార్లమెంటు సాక్షిగా తెలుపగా.. ఆస్ట్రేలియా కూడా అదే మాట చెప్పింది. యుద్ధనౌకలను హోర్ముజ్ జలసంధికి పంపడం వల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతాయంటూ యూకే ప్రధాని స్టార్మర్ ట్రంప్ అభ్యర్థనను తోసిపుచ్చారు.

మిగతా 10లో...

## మా కార్యకర్తలను అరెస్టు చేస్తారా?

**కాంగ్రెస్‌పై బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపాటు**



**హైదరాబాద్, మార్చి 16 మీడియా టుడే**
హిందువులను దుర్భాషలాడినందుకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, నిరసన వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేస్తారా అని కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మండిపడ్డారు. ఎమ్మెల్యే సామేల్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు. దళితుల హక్కులను ఎమ్మెల్యే సామేల్ కాలరాస్తున్నారని మాజీ ఎంపీ వెంకటేశ్ నేత ఆరోపించారు. దళితుడిగా చెలామణి అవుతూ రిజర్వేషన్ కేటగిరీలో ఎమ్మెల్యేగా గెలిచిన సామేల్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు బీజేపీ అధికార ప్రతినిధులు జె.సంగప్ప, సోలంకి శ్రీనివాస్ చెప్పారు. మరోవైపు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రిని బీజేపీ 'హజ్రత్' రేవంత్‌రెడ్డిగా అభివర్ణించింది. రేవంత్ మైనారిటీల బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ శుక్లా ఢిల్లీలో ఆరోపించారు.

# కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి రాంరాం?

- ఈ నెల 25, 26 తేదీల్లో నిర్ణయం ప్రకటిస్తారని ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరతారని అంటున్న అనుచరులు - కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు: జీవన్‌రెడ్డి



**జగిత్యాల, మార్చి 16 మీడియా టుడే**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ మారడానికి ఆయన ముహూర్తం సిద్ధం చేసుకున్నారని జగిత్యాల జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నెల 25 లేదా 26వ తేదీన కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పనున్నట్లు సమాచారం. ఉగాది తర్వాత శ్రీరామ నవమి పర్వదినానికి ముందు జీవన్‌రెడ్డి.. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై నిర్ణయం తీసుకోవటానికి ఆయన తన ప్రధాన అనుచరులు, కార్యకర్తలతో త్వరలో సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ మేరకు జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరులకు సంకేతాలు అందినట్లు సమాచారం. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలను ఆయన అనుచరులు తొలగించడం ఇందుకు మరింత బలాన్ని చేకూర్చింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో జీవన్‌రెడ్డి టచ్‌లో ఉన్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన మాకునూరి సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక విషయంలోనూ మనస్తాపానికి గురయ్యారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

# యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో చెత్తబుట్టలను ఏల్పుల రాము అందజేశారు




**మీడియా టుడే జగిత్యాల జిల్లా మార్చ్17**
**– గొల్లపల్లి మండల రిపోర్టర్ సట్టా రాజశేఖర్**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని 9వ వార్డ్ (కుర్మపల్లె)లో శుభ్రతను పెంపొందించాలనే ఉద్దేశంతో 20 చెత్త బుట్టలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, డైపర్స్, టానిక్ సీసాలు వంటి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో లేదా డ్రైనేజీల్లో పడేయడం వల్ల వర్షపు నీరు నిల్వై దోమలు పెరిగి ప్రజలకు అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు వాటిని శుభ్రం చేయడానికి కూడా చాలా కష్టపడాల్సి వస్తోంది. అందుకే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయడం ప్రతి ఒక్కరి అలవాటుగా మారాలి. ఇట్టి చెత్త బుట్టాల ను ఎల్పులా రాము అందించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ రవీంధర్ రావు మరియు ఎంపీవో ప్రదీప్ యాదవ్ పాల్గొన్నారులిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలం పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ ) రవీంధర్ రావు మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో శు భ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు, మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం మహారాజ్ ఘనంగా 92వ జయంతి ఉత్సవాలు

**జగిత్యాల జిల్లా మార్చి 16 మీడియా టుడే రిపోర్టర్ ( సట్టా రాజశేఖర్)**

జగిత్యాల జిల్లా కేంద్రం లో ఆదివారం బీసీ,ఎస్సీ,ఎస్టీ – జేఏసీ & డిఎస్పి,ధర్మసమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో కాన్సిరాం మహారాజ్ గారి 92వ జయంతి ఉత్సవాలు జగిత్యాల జిల్లా దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.. మన్యశ్రీ కాన్షిరాం మహారాజ్ కలలు కన్నా రాజ్యాన్ని తెలంగాణ గడ్డపై డాక్టర్ విశారదన్ మహరాజ్, నాయకత్వంలో సాధించి ఆయనకి ఘన నివాళులు అర్పిస్తాం అని తెలియజేశారు.జిల్లా అధ్యక్షుడు మానల కిషన్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్, బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ పట్టణ అధ్యక్షులు, గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ జేఏసీ కార్యదర్శి, సల్లూరి రాజ గౌడ్, పట్టణ ఉప అధ్యక్షులు చేనీ అనిల్, బీసీ సంఘం మహిళా అధ్యక్షురలు జాలజ, లక్ష్మి ,పెండం గంగాధర్ , ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు,ఉపేంద్ర




,కొటేష్,గంగరాజం,ప్రశాంత్,అశోక్,తిరుపతి,పోచరాజు, రాజేందర్, జేఏసీ గొల్లపెల్లి నాయకులు,తడూరి శ్రీనివాస్ చారి ,అశోక్, శాతల్ల లక్ష్మణ్, గంగాధర మధుసూదన్,తిరుపతి,జాన్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 16**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల (125) దరఖాస్తులను డిప్యూటీ కలెక్టర్ మాలతితో కలిసి జిల్లా అధికారుల స్వీకరించారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెను వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుజాత, ఎఫ్ & జి సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రమణమూర్తి, డిఆర్డిఏ సాంబ శివ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వ్యాపారాలపై ఆరోపణలు

**- సమగ్ర విచారణ చేయాలని పూణెం సరోజ డిమాండ్**

**మద్యం షాపులు, ఇసుక ర్యాంపులు, క్రషర్లు, చిట్టీ వ్యాపారాలపై ఆరోపణలు.**



**మణుగూరు,మార్చి16(మీడియా టుడే):**

పినపాక నియోజకవర్గం,మణుగూరు ప్రాంతంలో గిరిజనులను అడ్డుపెట్టుకుని కొందరు వ్యక్తులు పలు అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూణెం సరోజ ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.మణుగూరు పరిసర ప్రాంతాల్లో చిట్టీ వ్యాపారం, మద్యం వ్యాపారం, భూముల వ్యవహారాలు వంటి పలు రంగాల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు బినామీలను ఉపయోగించి కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టారని, అక్రమ చిట్టీల పేరుతో ప్రజల నుంచి భారీ మొత్తాల్లో డబ్బులు సేకరిస్తున్నారని ఆరోపించారు .అదేవిధంగా మద్యం వ్యాపారంలో కూడా గిరిజనుల పేర్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. మణుగూరు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా క్రషర్లు ఏర్పాటు చేసి కంకర తవ్వకాలు నిర్వహిస్తున్నారని, దీనివల్ల సహజ వనరులు నష్టపోతున్నాయని సరోజ ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక ర్యాంపుల నుంచి మద్యం వ్యాపారం వరకు పలు రంగాల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు వెంటనే దృష్టి సారించాలని ఆమె కోరారు. మణుగూరు ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజనుల పేరును ఉపయోగించి ఎవరైనా అక్రమ దందాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ అంశంపై ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అధికారులు, కలెక్టర్, ఎస్పీ స్పందించి వెంటనే విచారణ చేపట్టాలని, అలాగే ఇన్‌కమ్ టాక్స్ శాఖ ద్వారా కూడా పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు - ఎస్ హెచ్ ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి16(మీడియా టుడే):**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓ లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్‌బీ అధికారులను సంప్రదించి వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు.కేసు నమోదు అయినప్పటి నుంచి పరిష్కారం అయ్యే వరకు ప్రతి అంశాన్ని




ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్‌లైన్ నమోదు సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని తెలిపారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేసులకు సంబంధించిన ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంట్ సభ్యులు విజయసాయి రెడ్డి సేంద్రియ ఎరువులతో వ్యవసాయం

ఆంధ్రప్రదేశ్ వార్తలు :



శంకరాపురం వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ వ్యవసాయం లో భాగంగా అగ్నాస్త్రం మిరపచెట్లకు స్ప్రే చేస్తున్నారు.అగ్నాస్త్రం తయారీకి గోవు మూత్రం,నూరిన వేపాకులు,వెల్లుల్లి, మిరప కాయలు, పొగాకు ప్లాస్టిక్ డ్రమ్ము లో వేసి బాగా కలియబెట్టి,మరగపెట్టి 24 గంటలపాటు నిల్వవుంచి వడపోసి ఆపై చెట్లకు స్ప్రే చేస్తాము అని రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా, సహజసిద్ధమైన కంపోస్ట్,పశువుల ఎరువు,వర్మీకంపోస్ట్,మరియు జీవ నియంత్రణ పద్ధతులను ఉపయోగించి చేసే సుస్థిర సాగు విధానం వల్ల నేల ఆరోగ్యాన్ని,పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ,ఆరోగ్యకరమైన,పోషక విలువల గల ఆహారాన్ని అందిస్తుంది అని విజయసాయి రెడ్డి చెప్పారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి16(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, కలెక్టర్ వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబజార్ ప్రాంతానికి చెందిన సాంబ పూర్ణచంద్రరావు తమ పట్టా భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి గృహ నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు చేయగా, దానిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీకి చెందిన ప్రజలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని చేసిన విజ్ఞప్తిని పరిశీలించి ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు.టేకులపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన అశోక్ మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలిపి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరగా, మిషన్ భగీరథ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మణుగూరు మండలం విట్టల్‌రావు నగర్‌కు చెందిన రావుల రాములు తమ భూమిపై ఉన్న వివాదాన్ని పరిష్కరించాలని చేసిన దరఖాస్తును భూసేకరణ అధికారులకు ఎండార్స్ చేశారు.ములకలపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన ఉకంటి రవికుమార్ గ్రామపంచాయతీ ఖర్చులు, అప్పుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరగా, జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)–:**




సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో షి టీమ్ సిబ్బంది మండల పరిధిలో గల ఆకుపాముల నందు మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ పాఠశాల (బాలురు) లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరినారు. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభా రాణి షి టీమ్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, మార్చి 17, 2026

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## కోదాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన



**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)-:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు విమర్శించారు. సోమవారం కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ఇప్పటికీ అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల విద్యార్థులు, యువత నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోదాడ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా కార్యదర్శి ఎరగాని కళావతి, ఎరగాని రాధాకృష్ణ, రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, మేకల నాగరాజు, ఎడ్లపల్లి రామారావు, వనం నాగేశ్వరావు, ఒంగోలు పిచ్చయ్య, కనుమర్లపూడి శ్రీహరి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మార్చ్ 16**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ అహ్మద్ గూడ లోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కొత్త భాస్కర్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని, తనవంతుగా లక్ష రూపాయల విరాళం అందిస్తున్నానని తెలిపారు. తనను ఎన్నుకున్న గ్రామ పెద్దలకు యువకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం

## మహిళా పాత్రికేయులు వాకా మంజుల రెడ్డికి పురస్కార ప్రదానం



ఉమెన్స్‌డేని పురస్కరించుకుని మహిళా పాత్రికే యులకు పురస్కారాలు .మహిళా పారిశ్రామిక వేత్తలు ఇతర ప్రముఖుల కు శ్రీ ధాత్రి పురస్కారాలు.శనివారం నాడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రమణాచారి గారి ఆఫీస్ లో ఉదయం 11 గంటలకు పురస్కార ప్రదానం జరిగింది .సాక్షి (Sakshi) దినపత్రికలో పనిచేస్తున్న ప్రముఖ తెలుగు జర్నలిస్టు మరియు కాలమిస్ట్ వాకా మంజుల రెడ్డి. ఆమె సమాజం ,మహిళలు, సంస్కృతి మరియు సమకాలీన అంశా లపై విశ్లేషణాత్మకమైన కథనాలు రాస్తుంటారు .మహిళా సాధికారత, సామాజిక మార్పులకు సంబంధించిన విషయాలపై ఆమెకు మంచి గుర్తింపు ఉంది.ఆమె రాసిన కొన్ని కథనాలు మార్కెట్ ప్రభావం,మహిళల జీవనశైవంటి అంశాలను చర్చిస్తాయి.ఈ కార్యక్రమం నిర్వహకురాలు పాలపర్తి సంధ్యారాణి

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై బిజెపి నిరసన ర్యాలీ

## ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని తహసిల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రం



**మానకొండూర్ మార్చి16(మీడియా టుడే):** – భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మానకొండూర్ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ “6 గ్యారంటీలు -- 420 హామీలు వెంటనే అమలు చేయాలి” అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యాలయ అధికారి భావన గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డీ ,అప్పని తిరుపతి, మియపురం లక్ష్మణచారి, వంగల ఆంజనేయులు, భాషబోయిన ప్రదీప్ యాదవ్,మార్కొండ రమేష్ పటేల్, అరెల్లి శ్రీహరి,తాడూరి కిరణ్ రెడ్డి,ఎదులాపురం అశ్విన్ తేజ, నందగిరి బలరాం, బుద్దుల తిరుపతి,రావుల తిరుపతి,ఆరెపల్లి సునంద్, గంగదేవి శ్రీనివాస్, అనతోజు రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ ప్రతి అర్జీపై చర్యలు తీసుకోవాలి

## ఐటీడీఏ పీఓ బి. రాహుల్.- గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులకు ఆదేశాలు

**భద్రాచలం,మార్చి 16(మీడియా టుడే):** గిరిజన దర్బార్‌లో అర్జీలు పెట్టుకునే ప్రతి దరఖాస్తుదారునికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, మత్స్యకార సొసైటీల అనుమతులు, వ్యవసాయానికి కరెంట్, బోర్లు, మోటార్లు, గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం, జీవనోపాధి కోసం రుణాలు, ఉపాధి శిక్షణలు, దీర్ఘకాలిక రోగాల చికిత్సకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం, చిన్న వ్యాపారాల కోసం బ్యాంకు రుణాలు, సోలార్ విద్యుత్ సదుపాయం, పై చదువులకు ఆర్థిక సహాయం వంటి అంశాలపై గిరిజనులు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు.గిరిజన దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన గిరిజన కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించేందుకు



చర్యలు చేపడుతున్నట్లు పీఓ రాహుల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎఫ్‌డీసీ ఉదయకుమార్, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, ఎల్‌టిఆర్‌డిటి నాగేశ్వరరావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్‌ఈఓ లింగా నాయక్, హౌసింగ్ ఏఈ హేమంత్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి ఉత్సవాలకు ఐటీడీఏ పీవోకు ఆహ్వానం

## కళ్యాణం,పట్టాభిషేకం ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచనలు

**భద్రాచలం,మార్చి 16(మీడియా టుడే):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు, అర్చక స్వాములు సోమవారం ఐటీడీఏ పీవో చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం ఉత్సవాలకు రావాలని అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం వంటి ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజల్లో భక్తి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవస్థానంలో నిర్వహించే ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన సౌకర్యాలు, శాంతిభద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల



సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, అమరవాది రామాచార్యులు, ఎస్‌టీజీ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ గోడౌన్‌లపై ఆకస్మిక తనిఖీలు

## బ్లాక్ మార్కెట్‌కు సిలిండర్లు తరలిస్తే కఠిన చర్యలు : సివిల్ సప్లై డీటీ శివకుమార్

**మణుగూరు,మార్చి16(మీడియా టుడే):** పట్టణంలోని సింగరేణి గ్యాస్ గోడౌన్‌లో సివిల్ సప్లై డీటీ శివకుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్ సేల్స్ మేనేజర్ పవన్ కుమార్‌తో కలిసి గోడౌన్‌లోని స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కస్టమర్లకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. వినియోగదారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమయానికి గ్యాస్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదేవిధంగా మణుగూరు పట్టణంలోని పలు గ్యాస్ ఏజెన్సీలను కూడా తనిఖీ చేసి స్టాక్



రిజిస్టర్లు, ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డీలర్లను హెచ్చరించారు .ఎవరైనా సిలిండర్లను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు తేలితే సంబంధిత డీలర్‌తో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డీటీ శివకుమార్ స్పష్టం చేశారు. వినియోగదారులు కూడా గ్యాస్ సరఫరాలో ఏవైనా అవకతవకలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఆపండి

## సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు - రోడ్డుపై బైఠాయించి ధర్నా అరెస్టు చేసిన పోలీసులు

### గ్యాస్ కొరత అవ్వడంతో కొట్టుమిట్టాలు ఆడుతున్న సామాన్య ప్రజలు

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మార్చి17** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగిన సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వలన దేశంలో పెట్రోల్ గ్యాస్ కొరత ఏర్పడుతుందని ప్రశ్నించారు. కనుక తక్షణమే యుద్ధాన్ని ఆపాలని దేశ భారత ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు అయిన ట్రంప్ కు స్నేహితుడుగా ఉండకుండా, దేశంలోని బిజెపి ప్రభుత్వం వెంబడి స్పందించి యుద్ధం ఆపాలని సూచించారు. ప్రపంచ దేశాలన్నీ ఏకం కావలసిన అవసరం ఉందని అన్నారు. భారత ప్రభుత్వం తటస్థితి వైఖరి ఉండడానికి తన స్నేహితుడైన ట్రంప్ ను ప్రశ్నించాలని డిమాండ్ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు అధికంగా కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి సిపిఐ పార్టీ దీనికి వ్యతిరేకిస్తున్నామని అడ్డగిస్తున్నామని అన్నారు కనుక భారతదేశం బిజెపి ప్రభుత్వం వెంబడే పొరుగు దేశాలకు యుద్ధమాపాలని సమాచారం ఇవ్వాలని సూచించారు ఇలా యుద్ధం ఆపకుండా జరుగుతే రాష్ట్రంలోని పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు గ్యాస్ అధికంగా పెరుగుతాయని అన్నారు. కనుక సామాన్య ప్రజలకు జీవనానికి ఇబ్బందులు పలుతాయని కనుక మన దేశం నుంచి యుద్ధం ఆపే విధంగా సందేశం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర పార్టీ నాయకుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి యాదగిరి ఏ టి యు సి మండల కార్యదర్శి గిలక రాజు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకుడు శ్రీను ఏఐటీయూసీ నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్ నరేష్ నాయక్ కార్మిక సంఘ ప్రజలు పాల్గొన్నారు



# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేల్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 16, 2026:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట లోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి

**ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గ ప్రసాద్**

**ఏ.ఐ.ఏ.వై.ఎస్. ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**విశిష్ట మహిళ రమాబాయి అంబేద్కర్ 2026 పురస్కారాల అందజేత**



**మందమర్రి / మీడియా టుడే మార్చ్ 16 2026:**

మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పురుషులతో సమానంగా రాణించాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గ ప్రసాద్ అన్నారు. మందమర్రి మండలంలోని గద్దెరాగడి లో గల శాంకరీ గార్డెన్స్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు బండ శాంకరి అధ్యక్షతన నిర్వహించిన రమాబాయి అంబేద్కర్ - 2026 పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని వారు ఉన్నతంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజ బాగుపడుతుందని ఆయన అన్నారు. వయోజన విద్యాశాఖ డిడి అజ్మీర పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళలు చదువుకున్నప్పుడే సామాజిక బాధ్యత పెరుగుతుందని నిరక్షరాస్యులుగా మహిళలు ఉండకూడదని చదువుకోవడం వల్లే అభివృద్ధిలోకి వస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహిళలకు ఆటల పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభించి ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు విశిష్ట మహిళ రమాబాయి అంబేద్కర్ పురస్కారం - 2026 పురస్కారాలను అతిథులు చేత అందజేశారు. అవార్డుని అందుకున్న వారిలో మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య ప్రజా ప్రతినిధి, నీరటి రాజేశ్వరి జిల్లా ఉన్నతాధికారి, డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డాక్టర్ మాడ శ్రీదివ్య మెడికల్ ఆఫీసర్, గడ్డి శారద ఉపాధ్యాయురాలు, భాష శిరీష క్రైమ్ బ్రాంచ్ ఎస్సై, చంద్రపాటి శిల్ప శర్మ లాయర్, శేర్ల స్వర్ణలత ఇంజనీర్, తిరునగరి సాహితి బిజినెస్ ఉమెన్, కోట్నాక మమత స్పోర్ట్స్ ఉమెన్, గాజుల నర్మదా గౌడ్ ప్రముఖ నృత్య కళాకారిణి, ఎస్. నీలాదేవి ప్రముఖ రచయిత్రి, పోతుగంటి సౌజన్య పోలీస్ కానిస్టేబుల్, బంగారు వనిత అంగన్వాడీ టీచర్, బొడ్డు సరోజన అంగన్వాడి ఆయా, పూసాల సత్యవతి ఆర్పి మెప్మా, బెల్లాల భారతి ఏ.ఎన్.ఎం, ఈరబోయిన స్వరూప ఆశా కార్యకర్త, తొగరి అరుణ వంట కార్మికురాలు, మల్యాల రజిత పారిశుద్ధ కార్మికురాలు, ఎంబడి పద్మ వ్యవసాయ ఆదర్శ రైతు, కున్సోత్ వి జానకి ప్రసన్న బ్యాంకింగ్ రంగం, జాడ శ్రీలత సింగరేణి మహిళా కార్మికురాలు ఉన్నారు. ఈకార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా అతిథులుగా నస్పూర్ మండల విద్యాధికారి ఇడుగురాల పద్మజ, లయన్స్ క్లబ్ సఖి మంచిర్యాల అధ్యక్షురాలు ఎన్. రూప సఖి ప్రెసిడెంట్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కవిత అజయ్, కవిత వనిత వాక్కు కో ఫౌండర్, శాంకరి గార్డెన్స్ అధినేత పత్తి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, ప్రముఖ గాయకులు భూపతి నారాయణరావు, గౌరవ అధ్యక్షురాలు సుంకరి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి గోపిక, జిల్లా కార్యదర్శి సమీండ్ల లక్ష్మీ, కరాటే మాస్టర్ రమేష్ రాజా, సమీక్ష అకాడమీ కొరియోగ్రాఫర్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

### 75 ఏళ్ల వృద్ధురాలు పక్షవాతంతో మంచాన పడ్డా

# సంవత్సరాలనుండి న్యాయం కోసం పోరాటం

**"ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం - హైకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయరా విలేఖరి అయితే చట్టాలు వర్తించవా**

**"స్థలం: సాయిపూర్, Sy. No.141, తాండూర్ - 501141, వికారాబాద్ జిల్లా.**

**(వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం)**



తాండూర్ పట్టణంలోని సాయిపూర్ ప్రాంతంలో ఒక 75 ఏళ్ల వృద్ధురాలి న్యాయం కోసం సాగుతున్న పోరాటం ప్రస్తుతం అధికార వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.1997 సంవత్సరంలో తాండూర్ రెవెన్యూ శాఖ ద్వారా జhenbasamma అనే వృద్ధురాలికి D-Form పట్టా మంజూరు చేయబడింది.ఈ Sy.No.141 మొత్తం ప్రభుత్వ భూమి కాగా ప్రభుత్వం పేదలకు నివాస స్థలంగా మంజూరు చేసిన భూమి.అనంతరం అధికార అనుమతులతో ఇల్లు నిర్మించుకొని మున్సిపల్ పన్నులు కూడా చెల్లిస్తూ వస్తున్నారు.అయితే వారి ఇంటి ముందు ఉన్న 15 అడుగుల ప్రజా రోడ్డును ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్ల సమస్యలు ఏర్పడ్డాయి. దీనిపై మున్సిపల్ శాఖకు ఫిర్యాదు చేయడంతో నోటీసులు జారీ అయినప్పటికీ చర్యలు తీసుకోలేదు.దాంతో 2010లో హైకోర్టును ఆశ్రయించగా WP No.17514/2010 (CC No.84/2011) కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు ఆ అక్రమ కాంపౌండ్ వాల్ తొలగించబడింది. కానీ కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా 2022లో మళ్లీ రోడ్డుపై ముందుకు వచ్చి భవన నిర్మాణం ప్రారంభించబడింది.ఈ అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇక్కడ మరో కీలక అంశం ప్రజల్లో చర్చకు వస్తోంది.ఈ నిర్మాణం చేస్తున్న వ్యక్తి ఒక ప్రముఖ దినపత్రికకు చెందిన విలేఖరి కావడం, అలాగే ఆ నిర్మాణానికి పక్కనే నివసిస్తున్న తాండూర్ మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి గారు కూడా మంజూరు చేసిన స్థలం కన్నా ఎక్కువ స్థలాన్ని వినియోగించి నిర్మాణం చేసినట్లు ఆరోపణలు వినిపించడం వల్ల ఈ వ్యవహారంపై అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.ఈ విషయంపై గతంలో ఈనాడు దినపత్రిక యాజమాన్యానికి (Ushodaya Enterprises Pvt. Ltd., Ramoji Film City) కూడా మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయబడింది.అయితే ఇది సివిల్ మ్యాటర్ అని చెప్పి స్పందించకపోవడం బాధాకరం.ఇప్పటివరకు చేసిన ఫిర్యాదులుఈ సమస్య పరిష్కారం కోసం మేము ఇప్పటికే క్రింది అధికారులను మరియు విభాగాలను సంప్రదించాము:

వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారు CDMA Online Complaints Portalమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ (MA&UD) శాఖ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (CDMA) తెలంగాణ చీఫ్ సెక్రటరీ కార్యాలయం DTCP (Directorate of Town & Country Planning) TS-bPASS Online Portal రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO), తాండూర్ ముఖ్యమంత్రి కార్యాలయం (CMO) ప్రజావాణి కార్యక్రమం గవర్నర్ కార్యాలయం మండల రెవెన్యూ ఆఫీసర్ (MRO), తాండూర్ సోషల్ మీడియా ద్వారా కూడా సంబంధిత అధికారులకు విజ్ఞప్తులుఇన్ని స్థాయిల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు స్పష్టమైన పరిష్కారం లభించకపోవడం చాలా బాధాకరం.

**ప్రజల ప్రశ్నలు**

ప్రభుత్వ భూమిని ఆక్రమించడం చట్టపరంగా నేరం కాదా? హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడం Contempt of Court కాదా? ప్రజా రోడ్డును ఆక్రమించడం మున్సిపల్ చట్టాల ప్రకారం నేరం కాదా? విలేఖరి అయితే చట్టాలు వర్తించవా రాజ్యాంగం ముందు అందరూ సమానమనే సూత్రం ఎక్కడ నిలుస్తుంది?సాయిపూర్ Sy.No.141 ప్రభుత్వ భూమిలో జరిగిన నిర్మాణాలను వెంటనే పరిశీలించాలి.వారికి కేటాయించిన స్థలం ఎంత? ప్రస్తుతం నిర్మించినది ఎంత? అనే విషయాన్ని అధికారికంగా కొలిచి వివరాలు ప్రకటించాలి.అక్రమ నిర్మాణం ఉంటే వెంటనే తొలగించాలి.ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ గారు విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇవ్వాలి.హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఒక 75 ఏళ్ల పక్షవాతంతో మంచాన పడ్డ వృద్ధురాలు న్యాయం కోసం సంవత్సరాలుగా పోరాడుతున్నప్పుడు అధికారులు మౌనం పాటించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.రాజ్యాంగం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని నిలబెట్టాలని మేము కోరుతున్నాము.

## ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం అపాలి

**ప్రపంచ శాంతిని పరిరక్షించాలి**

**గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను వెంటనే తగ్గించాలి**

**బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి**

**గ్యాస్ కొరత ధరల పెరుగుదలకు బీజేపీ ప్రభుత్వ వినాధాలే కారణం**

**-సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



**మందమర్రి/ మీడియా టుడేమార్చి 16, 2026:**

మందమర్రి మండల సమితి ఆధ్వర్యంలో మందమర్రి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి పెరిగిన గ్యాస్ , నిత్యవసర వస్తువు ధరలను తగ్గించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బీమనాథుని సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్భందించడం, ఇరాన్ పై ఇజ్రాయిల్‌తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా భారత ప్రధాని నరేంద్రమోడీ ఆమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో ఆమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం ఆమెరికాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్ , పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజ్,జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు,వనం సత్యనారాయణ, మామిడి గోపి,ఎగుడ మొండి, సిపిఐ నాయకులు రాయబారపు వేంకన్న , బండారి రాజేశం, మేరుగు రాజేశం,ఆంథోనీ దినేష్, కే దేవానంద్, దొంతుల రాజం, దాసరి జనార్దన్, ఉప్పులేటి తిరుపతి,గుమ్ముల శ్రీనివాస్, గడ్డం సంతోష్, అవుల దుర్గ ప్రసాద్, దబ్బేట అరుణ్, హమాలి కార్మికులు, సంపత్, పోశం, సుమన్ ,తదితరులు పాల్గొన్నారు.

## భూములు త్యాగం చేసిన రైతులను బీటీపీఎస్ యంత్రాంగం విస్మరించింది

**మౌలిక సదుపాయాల్లో ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం విఫలం**

**ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు దుర్గ వినతి**



**మణుగూరు,మార్చి16(మీడియా టుడే):**

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులు, నిర్వాసిత గ్రామాల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని మణుగూరు మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందనకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ, ప్లాంట్ స్థాపన సమయంలో ప్రభావిత గ్రామాల ప్రజలు తమ భూములు, ఇళ్లు, ఆలయాలు, జీవనాధారాలను త్యాగం చేసినప్పటికీ ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు.ప్రభావిత గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, బీటీపీఎస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు పనిచేయకుండా ఉన్నాయని తెలిపారు. గోదావరి నది నుంచి వచ్చే కలుషిత నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా ప్లాంట్ నుంచి వెలువడే ఫ్లై యాష్, దుమ్ము కారణంగా గ్రామస్తులు శ్వాసకోశ, చర్మవ్యాధులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు.మణుగూరు--ఎటురు నాగారం రహదారి, గ్రామ అంతర్గత రహదారులు దారుణ స్థితిలో ఉన్నాయని, మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సౌకర్యాలు కూడా లేకపోవడంతో గ్రామాల్లో చెత్త, దోమల సమస్యలు పెరిగాయని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ప్లాంట్ యాజమాన్యం స్పందించి ప్రభావిత గ్రామాల సమస్యలను పరిష్కరించాలని, సిఎస్ఆర్ నిధులను నిర్వాసితుల గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.

# మాదారంలో శ్రీ రామనవమి నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి మార్చి 16**
ఉరుకోండ మండలంలోని మాధారం గ్రామంలోని ప్రాముఖ్య ప్రాచీన దేవాలయం అయిన శివ పార్వతి సీత రామాంజనేయ దేవాలయం సంబంధించిన ఉత్సవాలు కమిటీ ప్రతి ఏటా శ్రీ రామనవమికి బ్రహ్మోత్సవాలు, సీత రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.శ్రీరామనవమిఉత్సవాలకు సంబంధించి సంబంధించి ఉత్సవ కమిటీ ని గ్రామస్థుల అందరి అభిప్రయమేరకు చైర్మన్ ఎన్నిక మరియు సభ్యుల నియామక జరిగింది.ఈ కమిటీలో చైర్మన్ గాపాపిశెట్టి చంద్రమోహన్ నీ ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా1) రాజేశ్వర్ జి2)రాముల3) రాజేందర్ గౌడ్4)వీర రెడ్డి5)కిష్టయ్య 6)ఈశ్వరయ్య7)ప్రేమ్8)హుస్సేన్9)రాజు గౌడ్10)బోల్గం దివాకర్ గౌడ్ 11)శ్రీనివాస్ రెడ్డి12) మల్లయ్య13)నిరంజన్14)శంకర్ గౌడ్15) గణేష్16) శ్రీను 17)రవీందర్18)శ్రీనివాస్19)వెంకట్ రెడ్డి20) నరేష్21)సురేందర్ 22)నగేష్ ఆలయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది.

# పట్టపగలు దొంగల భీవత్సవం




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మార్చ్ 16**
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం పట్టపగలు చోరీ కలకలం రేపింది. సుభాష్ నగర్ కాలనీలో వెంకటరెడ్డి ఇంటికి తాళం వేసి భార్య శిరీష బయటకు వెళ్లగా, తిరిగి వచ్చేలోపు గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి 3 తులాల బంగారం, ఆండ్రాయిడ్ ఫోన్ ఎత్తుకెళ్లినట్టు బాధితులు తెలిపారు. కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 16**
శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా కారుల ఎక్సిబిషన్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి . ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మీనాక్షి కూచిపూడి కళా నిలయం గురువు శ్రీమతి మీనాక్షి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి కౌతం, పుష్పాంజలి, పలుకే బంగారమాయె, బ్రహ్మాంజలి, ఇదిగో భద్రాద్రి, ఇట్టి ముద్దులాడి బాలుడు, నాగేంద్ర హారాయ , చక్కని తల్లికి, అదిగో అల్లదిగో, నారాయణతే, అష్టలక్ష్మి , గరుడ గమన, లలిత హారతి అంశాలను సాత్విక, హిమాన్య, అనూష, అక్షర, నిహారిక, తమోగుణ, దర్శిని, సహస్ర , చిన్మయి, భవ్య, హారాణిక, భారతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ రాగం



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 16:**
బాపునగర్ , తారానగర్ లలో రంజాన్ ఈద్ కీ తోఫా కార్యక్రమాలలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ వినయ్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ తోఫా అందజేస్తున్నామని ,అందరికీ ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోహమ్మద్ జహంగీర్, మొహమ్మద్ గఫూర్, సయ్యద్ మీర్ అలీ, మొహమ్మద్ ముక్రమ్, మొహమ్మద్ అజీమ్, అహ్మద్, అస్లాం, అజర్, రిజ్వాన్, అమీర్, అల్తాఫ్, మన్సూర్, బాబా భాయ్, అజామ్, ఫుజెల్, అజామ్, జావీద్, నవాజ్, తన్వీర్, రెహాన, వహీదా మరియు స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల ఫోకస్

**- నవమికి భద్రాచలం పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి**

**- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం - కలెక్టర్ అంకిత్‌తో భేటీ**

**- సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్ పనులపై కీలక ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి16(మీడియా టుడే):**
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో సమావేశమై జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆలయ అభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్, పర్యాటకాభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

**నవమి సందర్భంగా సీఎం రేవంత్ పర్యటన**
శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, రవాణా, వసతి, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. "భక్తుల సేవలో ప్రభుత్వం" అనే నినాదంతో సేవలు అందించాలని పేర్కొన్నారు.

**భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులు**
భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.300 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించిందని మంత్రి తెలిపారు. తొలి విడతగా సుమారు రూ.100 కోట్ల వ్యయంతో భద్రాద్రి ప్రాకారం నిర్మాణానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని వెల్లడించారు. సీఎం పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు రహదారి సుందరీకరణ, డివైడర్లు, సెంటర్ లైటింగ్, పూల మొక్కల నాటకం వంటి పనులను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

**సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులు**
జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యాతాలకుంట టన్నెల్‌లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

**పాండురంగాపురం -మల్కాన్‌గిరి రైల్వే లైన్**
భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం -మల్కానగిరి రైల్వే లైన్‌కు అనుమతి లభించిందని మంత్రి వెల్లడించారు. తొలి దశలో సారపాక వరకు భూసేకరణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ రైల్వే లైన్ పూర్తయితే భద్రాచలం ప్రాంతంలో పర్యాటకాభివృద్ధి వేగవంతమవుతుందని, అలాగే బీపీఎల్ మరియు హెవీ వాటర్ ప్లాంట్లకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.

**విమానాశ్రయం ప్రతిపాదన**
భద్రాచలం--కొత్తగూడెం మధ్య విమానాశ్రయం నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. సంబంధిత శాఖలు సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో పర్యాటకాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు.

**రహదారులు, వ్యవసాయంపై దృష్టి.**
కొత్తగూడెం -భువనగిరి రహదారిలో భద్రాద్రి జిల్లాకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.

# కల్వకుర్తి బస్టాండులో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల వెంకటేష్




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 16**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఏ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రము మరియు చలివేంద్రము ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపల్ పట్టణ కేంద్రము ప్రయాణికుల ప్రాంగణం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, బచ్చు ఎల్లయ్య బీచని బాలకృష్ణ చిగుర్లపల్లి శ్రీధర్ (సాక్షి రిపోర్టర్ )గంధం ప్రసాద్, , సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్ ,సుశీల, ఈశ్వరయ్య ,వెంకటయ్య,వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ ,శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో గాయత్రి బ్యాంక్ తొలి వార్షికోత్సవం

**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని గాయత్రి బ్యాంకు తొలి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ కె.కిశోర్ మాట్లాడుతూ గత ఒక సంవత్సరం కాలంలో కస్టమర్లు ఉంచిన నమ్మకం మరియు సిబ్బంది కృషితో బ్రాంచ్ మంచి అభివృద్ధి సాధించిందని తెలిపారు.గాయత్రి బ్యాంక్ ద్వారా కస్టమర్లకు అనేక సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గోల్డ్ లోన్‌పై జీరో ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రతిరోజు ఏటీఎం సౌకర్యం, అలాగే ఎన్ ఈ ఎఫ్ టి ఆర్ టి జి ఎస్ మరియు మొబైల్ బ్యాంకింగ్ సేవలను జీరో ఛార్జీలతో అందిస్తున్నామని చెప్పారు. అలాగే బ్రాంచ్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీనివాస్, స్మార్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ రిటైర్డ్ మేనేజర్ స్వామి శ్రీనివాస్ రావు, చల్లా వెంకటేశ్వరరావు, ప్రముఖులు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాజుల దేవరపాడులో హిందూ సమ్మేళన మహోత్సవం




**మీడియా టుడే మధిర:**
ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామంలో ఈనెల 20వ తారీకున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళన సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు గూడూరు రమణారెడ్డి అధ్యక్షతన సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుల దేవరపాడులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రక్కన హిందూ సమ్మేళన సభను నిర్వహించడం జరుగుతుందని ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్యశ్రీ రాధా మనోహర్ దాసు పాల్గొంటారని, సనాతన ధర్మం, సాంప్రదాయాలు, దేవతార్చన, హిందూ సమ్మేళన వాటి విశిష్టత ప్రాముఖ్యతను గురించి స్వామీజీ ప్రవచించెదరని పేర్కొన్నారు. హిందూ బంధువుల ఐక్యత చాటుతూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల ప్రజానీకానికి గూడూరు రమణారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి తలప రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు చేబ్రోలు మల్లేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, మల్లారపు వెంకటేశ్వర్లు, కోమినేని కృష్ణారావు, పింగళి శ్రీను, మల్లారపు బాలయ్య, ఆవులూరు పెద్ద పుల్లారెడ్డి, జవాజి భాస్కరరావు, కాలసాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం పసుపులేటి వారి పెళ్లి వేడుక రమణీయం



**మీడియా టుడే మధిర:**

ఎర్రుపాలెం మండలం పరిధిలోని సఖున వీడు గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకటనారాయణ కుమార్తె తేజస్వి, గోపీచంద్ వివాహ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకలో రాజకీయ నాయకులు, బంధువులు, స్నేహితులు, వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మేకల రమేష్, వేల్పుల మొహంతు బాబు, చింతిరాల శ్రీనివాసరావు, స్వాతి ,సుస్మిత , బుజ్జి, ప్రభావతి, ప్రేమ కుమార్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## మామిడి రామారావు, కౌన్సిలర్



**కోదాడ మార్చి 16 (మీడియా టుడే)–:**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం మామిడి రామారావు అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మామిడి రామారావు అన్నారు.సోమవారం పట్టణంలోని కొమరబండ లోని మసీద్ లో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కొమరబండ మాజీ సర్పంచ్ ఆనంతు సైదయ్య, 9వార్డు కౌన్సిలర్ నరేష్, మత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, బత్తుల కృష్ణ,శీలర్,మునీర్, నానే అబ్దుల్, రఫీ,అబ్దుల్, పాషా,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్: మీడియా టుడే మార్చి 16 :**

నేరేడుచర్ల మండలం రాఘవాపురం గ్రామంలో 16-03-2026, సోమ వారం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నుండి వచ్చిన అనుభవజ్ఞులైన కంటి వైద్యులు నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా చేయనున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ తరచుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలలో నివసించే పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, లయన్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# వెంకటాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**మీడియా టుడే మధిర:**

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీసీ రోడ్డుకు సోమవారం స్థానిక సర్పంచి బొగ్గులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సంయుక్తంగా సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మండలాన్ని సమగ్ర అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయించేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉత్సాహంగా ఉన్నారని దానికి మనమందరం ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఈ క్రమంలోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీ వర్గర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుడేటి బాబురావు, నాగిరెడ్డి,మైనార్టీ సెల్ జాన్ పాషా, మండల్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ,పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# భవిత కేంద్రం, విద్యా సంస్థల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక పరికరాలు, వసతుల ఏర్పాట్లు**

**-విద్యార్థులలో ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా పకడ్బందీగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు**

**-1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం తరగతులు**

**కొణిజర్ల మండలంలోని భవిత కేంద్రం, చిన్న మునగాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్, బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు, మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు, పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి




పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ వైఫల్యంతో పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్తెల సృజన వ్యాఖ్య



**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే మార్చి 16 :**

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గ్యాస్ సరఫరాని మెరుగుపరచాలని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలపై నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన మాట్లాడుతూ.. కిరణ్ పై అమెరికా ఇజ్రాయిల్ ల యుద్ధాన్ని బిజెపి ప్రభుత్వం ఖండించాలని యుద్ధం వల్ల వస్తున్న నష్టాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఖాళీ సిలిండర్లతో నడిరోడ్డుపై నిరసన..**

పెరిగిన గ్యాస్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు శతమాతవ వుతున్నారని ఆమె అన్నారు. వెంటనే పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సిపిఐ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొని ఖాళీ సిలిండర్లతో నడిరోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిర్యాల రవి, శాఖ కార్యదర్శి గంధం మంగయ్య, మాజీ సర్పంచ్ గోనె లక్ష్మి, అంకయ్య అబ్దుల్ భాష, సత్యనారాయణ,తాళ్లూరు సత్యం, శ్రీనివాసరెడ్డి, రామారావు, అంకరాజు,నాగేశ్వరరావు, వెంకటి,మధు రెడ్డి,వీరయ్య,శ్రీను, బాలు, ఎలమంద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# యుద్ధం ఆపించండంటూ ఐక్యరాజ్యసమితికి లేఖలు రాసిన తేజ విద్యాలయ విద్యార్థులు

**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)–:**

కోదాడకు చెందిన (182 )మంది తేజ విద్యాలయ విద్యార్థులు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ మీద చేస్తున్న యుద్ధం ఆరు చేయుంచగలరని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియా ఘట్టెరస్ కు లేఖలు రాయడం జరిగింది. యుద్ధం వలన సామాన్య ప్రజలు , ముఖ్యంగా చిన్నారులు చనిపోవడం, ఎంతో వికలాంగులు కావడం, నిర్వాసితులుగా మారడం జరుగుతుందని ఈ లేఖలలో పేర్కొన్నారు. భారత దేశంలో కూడా యుద్ధ ప్రభావం కనబడుతుందని ముఖ్యంగా గ్యాస్, ఇంధన వనరుల కొరత ఏర్పడిందని దీని మూలంగా అన్ని నిత్యావసర వస్తువుల ధర పెరుగుతుందని రాసారు. క్రూడాయిల్ వెలికి తీసే భావనల మీద క్షిపణులతో దాడి చేయడం వలన పర్యావరణానికి పెద్ద ప్రమాదముందని వెంటనే యుద్ధం ఆపుచేసి చర్చల ద్వారా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని విద్యార్థులు తమ లేఖలో వివరించారు. పశ్చిమాసియాలో ఏర్పడిన ఉద్రిక్తతలు మరియు యుద్ధం వలన భారత దేశం నుండి బ్రతుకు దెరువు కోసం వెళ్లిన లక్షలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారిని వెంటనే భారత్ కు రప్పించాలని విద్యార్థులు లేఖలో విజ్ఞప్తి చేసారు. యుద్ధం వలన వినాశనం తప్ప మరేమి ఉండదని విద్యార్థులు లేఖలలో పేర్కొన్నారు. తేజ విద్యాలయ విద్యార్థులు ప్రతి వారం రాసే సృజనాత్మక రచనా విధానంలో భాగంగా లేఖారచన కోసం ఈ సారి యుద్ధానికి వ్యతిరేకంగా లేఖా రచనను ఎంచుకోవడం జరిగింది. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ను ఉద్దేశించి



వారి భారత కార్యాలయం గల న్యూఢిల్లీ కి పోస్టు కార్డు మీద ఉత్తరం రాయడం జరిగింది. విద్యార్థులు ఈ లేఖా రచనలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ లేఖా రచనను అకడమిక్ సహాయకులు జోస్ సామ్యూల్ , ఆంగ్ల ఉపాధ్యాయుడు మహ్మద్ ఆరిఫ్ నిర్వహించారు. ఈ లేఖలను పోస్టు ద్వారా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కు పంపించడం జరిగింది. ఈ లేఖారచన ద్వారా విద్యార్థులకు యుద్ధం వలన జరిగే దుష్పరిణామాలు గురించి తెలుస్తుందని భవిష్యత్తులో వారు యుద్ధ వ్యతిరేకత కలిగి శాంతి ని కోరుకుంటారని ప్రిన్సిపాల్ రమాదేవి పేర్కొని విద్యార్థులను అభినందించారు.

మీడియా టుడే
మంగళవారం, మార్చి 17, 2026

## ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై అనునిత్యం అందుబాటులో ఉండాలి : దీప్తి

### ప్రజా మన్ననలు పొందాలంటే ప్రజలకు సేవ చేయాలి



**మీడియా టుడే మధిర:**
ప్రజా లమన్ననలు పొందగలి గిన వారి నిజమైన నాయకు లని, ప్రజాప్రతినిధులు అను నిత్యం ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చీపురుపల్లి దీప్తి పేర్కొన్నారు. సోమవారం మధిర తెలంగాణ గ్రామీణ బ్యాంకు బంజారా కాలనీ శాఖ డిపాజిట్లు సేకరణలో భాగంగ ఇల్లందులపాడు వెళ్లిన బ్యాంకు మేనేజర్ దీప్తి ఇటీవల మదిర మున్సిపాలిటీ చైర్మన్గా నియమితులైన సామినేని సుజాత రామనాధాన్ని మర్యాదపూర్వం కలిసి చైర్మన్ సుజాతను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యదేవ కోటేశ్వరావును కూడా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీని ఆధునికరిస్తూ మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ను సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి బ్యాంకు మేనేజర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు

## విశారదన్ మహారాజును వెంటనే విడుదల చేయాలి



**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)–:**
ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులని పరామర్శించడానికి వెళ్లిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ గ అక్రమ అరెస్టును ఖండిస్తూ విశారదన్ మహరాజ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు మండల కేంద్రంలో రోడ్డు రాస్తారోకో నిర్వహించిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మేరిగ సైదాబాబు మాట్లాడుతూ వెంటనే విశారాధన్ మహారాజు విడుదల చేయకపోతే నేషనల్ హైవేలను దిగ్బందిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మహేష్ మాదిగ జాగృతి సంఘం నాయకులు బొడ్డుపల్లి వంశీ పార్టీ కుమ్మెర సంఘం నాయకులు కార్తీక్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మారోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు

## హుండీ లెక్కింపు




**రాయికల్–మీడియా టుడే–మార్చి 16:**
రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ పంచముఖ సూర్యనారాయణ (గుడికోట) దేవాలయ హుండీని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం లెక్కించరు. హుండీ ఆదాయం 82535 రుపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్, పూజారి మంగోలి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంతెన మహేందర్, కోశాధికారి సంబారు శ్రీనివాన్, సంయుక్త కార్యదర్శి సంకోజి అశోక్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**రాయికల్–మీడియా టుడే–మార్చి 16:**
రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి. ...పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనగందుల వీరేశం, కార్యదర్శి అయిత నరేందర్, నాయకులు గంప ఆనందం, ఎనగందుల సత్యనారాయణ, చింత అశోక్, లింగ శ్రీనివాస్, చౌడారపు లక్ష్మినారాయణ, కూరగాయల అశోక్, పిప్పారి జగన్ మోహన్, ఆంజనేయులు, సురేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇండో- అమెరికన్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటు వీధుల్లో

## కదం తొక్కిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

### -ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భారతదేశంలోని రైతుల కడుపు కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా ఈరోజు అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కూడా భారతదేశంలో రైతులకు వ్యతిరేకంగా పార్లమెంటులో మూడు చట్టాలు తీసుకువస్తే వాటిని వెనక్కు తీసుకునే వరకు యువజన కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అమెరికాపై భారత్ ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి భారత దేశంలో రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని ఈ ఒప్పందం రద్దయ్య వరకు ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనలు ఎదుర్కోవలసి వస్తుందని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ శరత్, సత్తుపల్లి, పాలేరు, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, గరిడేపల్లి కిషోర్, బానోత్ కిరణ్ కుమార్, ఐవైసీ డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, మధిర, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ ఉప–అధ్యక్షులు జంగం రాజేష్, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయితేజ, ఖమ్మం మాజీ అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, కొనిజర్ల మండల అధ్యక్షులు రెడ్డిబోయినా ముత్తారావు మరియు యడ్లపల్లి తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## యుద్ధోన్మాదం నశించాలి

### ప్రపంచ శాంతి వర్ధిల్లాలి - యుద్ధం వద్దు శాంతి ముద్దు

### - ప్రపంచ శాంతిని కాపాడదాం - కోదాడలో విశ్రాంత ఉద్యోగుల నిరసన

**కోదాడ, మార్చి 16 (మీడియా టుడే)–:**
ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పెన్షనర్ల భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ ఉన్న గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ యుద్ధం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాకుండా, పెట్రోల్, గ్యాస్ కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం వసుదైక కుటుంబంలా వర్ధిల్లాలని, యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు




వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్దాని, భ్రమరాంబ, హాజీనాయక్, భూపాల్ రెడ్డి, బాలేమియా, మణి రామ్, తదితర కార్యవర్గ సభ్యులు పెన్షనర్లు పాల్గొన్నారు..

## ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

### యూనియన్ల కతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు

### ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ - ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూ కేటాయింపు త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మార్చి16(మీడియా టుడే):**
జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా అమలుకావాలంటే అవసరమైన భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో భూమి కేటాయింపు, భూమి అవసరాల అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల పరిధిలో అమలులో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఆయా శాఖల ద్వారా మంజూరైన పనుల వివరాలు, వాటి ప్రస్తుత పురోగతి, ఎప్పుడు మంజూరు అయ్యాయి, ఇప్పటివరకు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి అనే అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఏ పథకం కింద పనులకు మంజూరు లభించి...

## 5 లక్షల వ్యయంతో గ్రామాశీ అభివృద్ధి కృషి



**గరిడేపల్లి మార్చ్ 16 మీడియా టుడే**

గరిడేపల్లి మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో అభివృద్ధి పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీఎంపీపీలు పగిడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్ లు సోమవారం ఇరువురు ప్రారంభించారు. ఎంజీఎన్ఆర్ జి ఇ ఎస్ నిధులు 5లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ పల్లెసీమల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్రి మహేష్, ఉపసర్పంచ్ యామగాని శైలజ, గ్రామశాఖ అధ్యక్షులు వట్టికూటి వెంకటనర్సయ్య, వార్డు సభ్యులు అనంతు త్రివేణినరేష్, మచ్చ అలివేలు గురవయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి వట్టికూటి అంజయ్య, నాయకులు రాతికింది అంజయ్య, యామగాణి వెంకయ్య, రాతికింది సోమయ్య, అవిరేణి వెంకయ్య, కొమరాజు గోపాల్,రాతికింది సాయి, రాతికింది బాలకృష్ణ, అవిరేణి అంజయ్య, కోట సుధాకర్, రాతికింది హరికృష్ణ, కోట మట్టపల్లి, కుర్రి కోటయ్య, చామకూరి శ్రీనివాస్, కడప వీరాస్వామి, కోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్ 28.68 కోట్లు

### -11 అంశాలు ఏకగ్రీవంగా అమోదం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 16:**

రాయికల్ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశము జరిగింది. ఇందులో 28.68 కోట్లతో తయారు చేసిన బడ్జెట్ ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. పట్టణములో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్యల గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించినారు. అన్ని వార్డులలో అమృత్ ప్రాజెక్టు నీటి సరఫరా సంబంధిత పనులు... సిసి రోడ్ల మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. 11అంశాలతో పాటు టేబుల్ ఎజెండాగా 3అంశాలను ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మాణించారు. ఈ సమావేశములో మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, కూనారపు మానస, వేముల మౌనిక, పల్లికొండ. గంగాధర్, బత్తిని మహేశ్వరి, మచ్చ గంగలక్ష్మి, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మార్చి 16:**

రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం బిజెపి మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసీల్దార్ నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ఆకుల మహేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలని రైతుబందు15వేలు, రైతు బోనస్, విద్యార్థుల ఫీజు రెంబర్స్మెంట్, దళితులకు 12000 ఇవ్వాలని, కళ్యాణలక్ష్మి పథకం కింద మహిళలకు తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, తోపారపు ప్రశాంతి కునారపు మానస, వేముల మౌనిక, నాయకులు ఏనుగు ముత్యం రెడ్డి, ఏనుగు రవీందర్, కూనారపు భూమేష్, అల్లే నర్సయ్య, సింగనీ సతీష్, చందా రమేష్, బనావత్ తిరుపతి, ఉడుత రవీందర్, నల్లాల శేఖర్, సామల్ల సతీష్, గంగాధర్, అదిరెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కుల వివక్షను రూపుమాపాలి



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 16 కోదాడ చిలుకూరు**

చిలుకూరు మండలం ఆచార్యుల గూడెంలో కుల వివక్ష గ్రామానికి చెందిన శ్రీ కోదండ రామాలయ కమిటీ గత కొద్ది రోజుల కింద వేయడం జరిగింది ఈ కమిటీలో కులాల ప్రతిపాదికన ఆధిపత్య కులాలు అగ్రకులాలు మాత్రమే అధ్యక్షులుగా ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉంటున్నారు ఈ కమిటీలో అసలు గ్రామాన్ని నిర్మించి గ్రామ స్థలదాతలుగా, ఆలయ స్థల దాతలుగా, గ్రామ ప్రధాన రోడ్ల దాతలుగా ఉన్న దళిత బీసీ జాతులు కల్పించట్లేదు ఆ జాతులు మాదిగ, కుమ్మరి, చాకలి, విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, గౌడ కులాలకు చెందిన వారిని మీరు సమాజంలో పనిబాటు వారు, మాకు సేవ చేయడానికి ఉన్నవారు అని చెప్పి అవమానకరంగా, వెలివేసిన వారిగా చూస్తున్నారు. కావున గ్రామంలో సామాజిక న్యాయం సమానత్వం కల్పించి గ్రామంలో పర్యటించి దేవాలయ కమిటీలో అన్ని కులాలను తీసుకొని దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని దేవాలయానికి ఉన్న ఐదు ఎకరాల భూమిని కూడా దేవాదాశాఖ పరిధికింది తీసుకురావాలని గ్రామస్తులు అందరూ కలిసి చిలుకూరు మండలం తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ కన్వీనర్ మేరుగ సైదాబాబు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి సురేష్ గ్రామస్తులు రావులపెంట భాను, వెంకటనారాయణ, బొడ్డుపల్లి సురేష్, గండు వెంకన్న, మారోజు సైదాచారి, బొడ్డుపల్లి వంశీ, పారెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 16 :**

మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125 వ జయంతి ని కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక పొట్టి శ్రీరాములు చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి కరీంనగర్ ప్రథమ పౌరుడు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మహనీయునికి పూలమాలలు వేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మద్రాసు లో ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు త్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రం సాధించారని కొనియాడారు. కరీంనగర్ పట్టణ సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరికి ప్రాణత్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు, అనంతరం కరీంనగర్ మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ ను కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం శాలువతో సన్మానించి సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఏ వి మల్లికార్జున్, కార్పొరేటర్ బండ రమణ రెడ్డి, పట్టణ సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయికృష్ణ, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల రామేశం,రాచమల్ల ఆంజనేయులు, గంప జగన్, మరియు పట్టణ ఆర్య వైశ్య అభ్యుదయ సంఘాల అధ్యక్షులు, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.





# దేశాభివృద్ధికి జనగణన కీలకం

**- జనాభా గణన -2027పై అధికారులకు శిక్షణ**

**- పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచన - నిర్మల్ కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమం**




**నిర్మల్, 16 మార్చి**

దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. భారత జనాభా గణన--2027కు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన ప్రక్రియ ప్రాముఖ్యతపై అధికారులు, సిబ్బందికి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ఆధారంగానే ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను సమగ్రంగా అర్థం చేసుకోవడంలో జనగణన ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా పని చేయాలని తెలిపారు. ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందేలా బాధ్యతతో వ్యవహరించాలని చెప్పారు. జనాభా గణన కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించి జనగణన ప్రక్రియలో సహకారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సీపీఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జనాభా గణన--2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# మూసీ సుందరీకరణతో నయా హైదరాబాద్

**క్యూర్, ప్యూర్, రేర్ జోన్లతో వేగంగా అభివృద్ధి..**

**సంస్కరణలతో ప్రజలకు విస్తృత అవకాశాలు**

**వరల్డ్ గ్లోబల్ హబ్‌గా కోర్ అర్బన్ రీజియన్**

**జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో క్యూర్ చట్టం**

**రూ.4,903 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్లు**

**అసెంబ్లీలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగం**

**సీఎం, మంత్రుల కితాబు.. బీఆర్ఎస్ నిరసన**

హైదరాబాద్, మార్చి 16



'తెలంగాణ రాష్ట్రం చారిత్రక మార్పు దిశగా అడుగులేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్.. కేవలం ఆర్థిక కేటాయింపుల కోసమే కాదు. అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన భవిష్యత్తు తెలంగాణ నిర్మాణానికి మార్గదర్శనం. రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలను తీర్చేందుకు.. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే రోడ్ మ్యాప్' అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వెల్లడించారు. ఆవిష్కరణల్లో అగ్రగామిగా, బలహీన వర్గాలకు భరోసాగా, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే తెలంగాణను నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఉభయసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గవర్నర్ మాట్లాడుతున్న సమయంలో నిరసన తెలుపుతూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయగా... ప్రసంగాన్ని సమర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంచుకునే ప్రతి పాలసీ, అమలు చేస్తున్న ప్రతి సంస్కరణ ఈ ప్రాంత ప్రజలకు విస్తృత అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్-2047విజన్‌కు అనుగుణంగా తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ప్రభుత్వం రూపొందించిందని పేర్కొన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను రూపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) రూ. 17.82 లక్షల కోట్లు కాగా, 10.7శాతం వృద్ధి రేటు నమోదైందని చెప్పారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 4.99 శాతం ఉండగా... రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి చేరుకుందని వివరించారు. గవర్నర్ ప్రసంగం పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే..

### క్యూర్, ప్యూర్, రేర్.. వ్యూహం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా, సమతుల్యంగా, సమ్మిళితంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా, క్యూర్, ప్యూర్, రేర్ పేరిట వికేంద్రీకృత వ్యూహాన్ని అనుసరిస్తోంది. నెట్ జీరో సిటీగా, వరల్డ్ గ్లోబల్ హబ్‌గా కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న పెరీ అర్బన్ రీజియన్(ప్యూర్)ను మాన్యుఫ్యాక్చర్, లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇక, రూరల్ అగ్రి రీజియన్(రేర్)లో వ్యవసాయ అనుకూల విధానాలు, ఎకో టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలను నెలకొల్పాలని యోచిస్తోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా గ్రేటర్ హైదరాబాద్‌ను సైబరాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లుగా విభజించింది. పునఃవ్యవస్థీకరణతో నగర పాలనను ప్రజలకు మరింత చేరువ చేయనుంది. ఇప్పుడున్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో కొత్తగా క్యూర్ చట్టాన్ని తీసుకురానుంది. హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు, హైడ్రాను ఒకటే పాలనా పరిధిలోకి తేనుంది. హిల్ట్ పాలసీతో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలించాలని నిర్ణయించింది. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. 55 కిలోమీటర్ల మేర మూసీ సుందరీకరణతో నయా హైదరాబాద్ ఆవిష్కృతం కానుంది. గోదావరి నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు అనుసంధానం చేసి, 2.5 టీఎంసీల నీటితో మూసీకి జీవం పోయనుంది. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య అనుసంధానాన్ని మరింత మెరుగుపరచడానికి రేడియల్ రోడ్లను నిర్మించే ప్రతిపాదనలున్నాయి. ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాలను వేగంగా నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస విధంగా ఫ్యూచర్ సిటీ కోసం దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5.75లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం గర్వకారణం.

### 15.12లక్షల కొత్త రేషన్‌కార్డులు

రాష్ట్రవ్యాప్తంగా 15.12లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఫలితంగా రాష్ట్రంలోని 3.38కోట్ల మంది ప్రజా పంపిణీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇప్పటివరకు 3,24,536 ఇళ్లు మంజూరు చేయగా... 2,62,449 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 269కోట్ల జీరో టికెట్లు ఇచ్చాం. గృహ జ్యోతి కింద 53.09 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల మేర ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. దీనికి రూ.3,900 కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల నిర్మాణానికి ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇనట్వస్టమెంట్ బ్యాంక్ నుంచి రూ.4,903 కోట్ల రుణం తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఏటా 11,000 కోట్లు ఖర్చు చేస్తోంది. వరంగల్ హెల్త్ సిటీ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీ నగర్‌లో టిమ్స్ ఆస్పత్రులు, ఉస్మానియా ఆస్పత్రి, 17 మెడికల్ కాలేజీల నిర్మాణం కొనసాగుతోంది. డ్రగ్స్ ముప్పును ఎదుర్కునేందుకు ఈగల్‌ను ఏర్పాటు చేసింది. ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది.

# అమరజీవి స్ఫూర్తితో అమరావతి

## ఆయన ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు

**రైతుల త్యాగంతో రాజధానికి 33 వేల ఎకరాలు**

**పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే రైతులు పోరాడి రాజధానిని నిలబెట్టుకున్నారు**

**మూడేళ్లలో తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా అమరావతి నిలుస్తుంది**

**దేశంలో ఏపీని నంబర్1గా నిలబెట్టడమే అమరజీవికి మనమిచ్చే ఘన నివాళి**

**ఆయన త్యాగాన్ని తెలుగు జాతి మరువరాదు**

**కోమటి, శెట్టి, గుప్తా, వైశ్య వంటి పేర్లు తీసేసి ఆర్య వైశ్య కులంగా జీవో తెస్తాం**

**58 అడుగుల 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ సభలో సీఎం చంద్రబాబు**

గుంటూరు, మార్చి 16

అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే అమరావతి రాజధాని కొనసాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిని లేకుండా చేయాలని చూసిన నాటి వైసీపీ పాలకులపై రైతులు అమరజీవి స్ఫూర్తితో పోరాడి నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. సోమవారం అమరావతి రాజధానిలోని శాఖమూరులో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫై?స(త్యాగ శిల్పం)ను సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగానికి, అమరావతి రైతుల త్యాగానికి మధ్య సారూప్యత ఉందన్నారు. పొట్టి శ్రీరాములు కఠోరమైన దీక్ష, ప్రాణత్యాగంతో భాషాప్రయుక్త ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని చెప్పారు. అమరావతిలో 29 వేలమంది రైతులు త్యాగం చేసి 33 వేల ఎకరాల భూమిని ఇవ్వడంతో రాజధాని రూపుదిద్దుకుంటోందరు. అమరావతిని రాబోయే మూడేళ్లలో నిర్మించబోతున్నామని ప్రకటించారు. ప్రధాని మోదీ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని, అలాగే తాము దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను నంబరు 1 స్థానంలో నిలబెట్టి పొట్టి శ్రీరాములుకు ఘనమైన నివాళులు అర్పిస్తామని అన్నారు. 'స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు. అందరివాడు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు. అమెరికాలో స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ ఉంది. మన దేశంలోని గుజరాత్‌కు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఉంది. ఏపీలో ఇక స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్ చిరకాలం ఉంటుంది.

### నాడు, నేడు తెలుగుజాతి పోరాటం

'తెలుగు జాతి గతంలోనూ, ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. రాజీ మార్గంలో ఆంధ్ర రాజధానిగా కర్నూలు, గుంటూరులో హైకోర్టు.. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాద్ ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించింది. అనంతరం అమరావతి రాజధానిగా నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడింది. 2019-24 మధ్యలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది. మూడు రాజధానులన్నారు. అసలు రాజధానే లేని పరిస్థితి




తెచ్చారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేసింది. ఇప్పుడు ప్రజా రాజధానిగా అభివృద్ధి చెందుతోంది. తెలుగుజాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది. వివిధ సందర్భాల్లో కలిసి ఉంది. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి' అని చంద్రబాబు అన్నారు.

### రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర

'2019-24 మధ్యలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర. ప్రజలను భాగస్వాములను చేసి రాజధాని నిర్మాణం మొదలు పెట్టాం. ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. 21 నెలల్లోనే మంచి ఫలితాలు సాధించేలా పాలన చేస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి. ఇలాంటి ప్రాజెక్టును గత ప్రభుత్వంలో విధ్వంసం చేశారు.గోదావరి పుష్కరాలకంటే ముందే జాతికి అంకితమిస్తాం' అని అన్నారు.

### సగర్వంగా చెప్పుకొనేలా..

'ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండడమే కాదు.. రాష్ట్రానికి రాజధాని కూడా ఉండాలి. అమ రావతి అని తెలుగువారు గర్వంగా చెప్పుకొనేలా తీర్చిదిద్దుతాం. మూడేళ్లలో అమరావతిని ఎలా అభి వృద్ధి చేస్తామో మీరే చూస్తారు. కొం దరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రభుత్వం అం దరిది. ప్రతి ఒక్కరికీ న్యాయంచేస్తాం' అని అన్నారు.

### ఆర్యవైశ్యుల సెంటిమెంటును గౌరవించాం

'గడచిన ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకునేందుకు భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎలాంటి స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. దానధర్మాలకు ఖర్చు చేసే ఏకైక వర్గం ఆర్యవైశ్యులు. రూ.10 సంపాదిస్తే రూ.2 దానధర్మాలకు ఖర్చు చేస్తారు. అది వారి గొప్పతనం. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కూడా ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో ఏర్పాటు చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా ఇటీవలే నిర్వహించాం. వాసవీ తల్లి పుట్టిన ప్రాంతం పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చాం. ఆర్యవైశ్యుల సెంటిమెంటును గౌరవించాం. గుప్తా, శెట్టి, కోమటి, వైశ్య వంటి వేర్వేరు పేర్లు లేకుండా అందరిని ఆర్యవైశ్యులు అని పరిగణించేలా జీవో తెస్తాం. అభివృద్ధి-సంక్షేమం సమతూకంతో సుపరిపాలన సాగిస్తాం. హెల్తీ-వెల్దీ-హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అందరికీ న్యాయం చేయగలినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి. ఆయన స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం' అని సీఎం అన్నారు.

### ఉచిత వైద్యశాలకు 10 ఎకరాలు ఇవ్వండి

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ సీఎంకు ఓ ప్రతిపాదన నివేదించారు. జీఎంఆర్ సంస్థ తన సొంత నిధులతో ఉచిత వైద్యశాల ఏర్పాటుకు ముందుకొచ్చిందని, అమరావతిలో మరో 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. సభలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, కందుల దుర్గేశ్, సవిత, ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, తెనాలి శ్రావణ్‌కుమార్, వసంత కృష్ణప్రసాద్, డూండీ రాకేశ్, టీడీపీ సీనియర్ నాయకుడు అంబికా కృష్ణ, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు అనురాధ దేవకి, రేవతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు నాటో షాక్...

**హోర్ముజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలను పంపేందుకు బ్రిటన్, జర్మనీ, బెల్జియం, స్పెయిన్, డెన్మార్క్, ఫ్రాన్స్ నో**

**నేను కోరిన సాయం చేయకపోతే నాటో దేశాల భవిష్యత్తు చెడ్డగా ఉంటుంది: ట్రంప్**

లండన్, మార్చి 16:

"హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేయడం వల్ల ఇబ్బందిపడే దేశాలన్నీ.. నౌకల రవాణాకు ఆ మార్గం తెరిచే ఉంచేందుకు తమ నౌకాదళాలను పంపాలి. ప్రపంచ శాంతి భద్రతల కోసం అందరం కలిసికట్టుగా ఈ పని చేద్దాం" అంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు అమెరికా మిత్రదేశాలే నిష్కర్షగా 'నో' చెప్పేశాయి. చైనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, యూకే.. తదితర దేశాలు హోర్ముజ్ జలసంధి వద్దకు తమ తమ యుద్ధనౌకలను పంపుతాయని ఆయన ఆశించగా.. వాటిలో ఒక్క దక్షిణ కొరియా మాత్రమే ఆయన ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు తెలిపింది. మిగతా దేశాలేవీ సానుకూలంగా స్పందించలేదు. తమకు ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏదీ లేదని జపాన్ ప్రధాని టకైచీ ఆ దేశ పార్లమెంటు సాక్షిగా తెలుపగా.. ఆస్ట్రేలియా కూడా అదే మాట చెప్పింది. యుద్ధనౌకలను హోర్ముజ్ జలసంధికి పంపడం వల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతాయంటూ యూకే ప్రధాని స్టార్మర్ ట్రంప్ అభ్యర్థనను తోసిపుచ్చారు. విస్తృత యుద్ధంలో అడుగుపెట్టాలని బ్రిటన్ అనుకోవట్లేదన్న ఆయన.. తమ దేశం ఈ వివాదంలో వాషింగ్టన్‌ను అనుసరించదని స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధిని తెరవడానికి మిత్రదేశాలతో కలిసి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నానని.. కానీ, అది నాటో మిషన్ కాదని స్టార్మర్ స్పష్టం చేశారు. జర్మనీ విదేశాంగ మంత్రి జాన్ వేడ్‌ఫుల్ కూడా ట్రంప్ పిలుపునకు ప్రతికూలంగా స్పందించారు. సముద్ర మార్గాలను కాపాడుకునే విషయంలో జర్మనీ ఎప్పుడూ నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తుందని.. కానీ, హోర్ముజ్ వద్దకు తమ దేశ నౌకలు ఇప్పటికిప్పుడు వెళ్లాల్సిన అవసరం తనకు కనపడట్లేదని ఆయన స్పష్టం చేశారు. అత్యంత శక్తిమంతమైన అమెరికా యుద్ధనౌకలు చేయలేని పనిని యూరప్ దేశాలకు చెందిన యుద్ధనౌకలు చేస్తాయని ట్రంప్ ఎలా అనుకుంటున్నారని జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ ప్రశ్నించారు. ఇది అసలు తమ యుద్ధం కాదని.. ఈ యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని వ్యాఖ్యానించారు. ఇక, ఫ్రాన్స్ రక్షణ మంత్రి క్యాథరిన్.. హోర్ముజ్‌కు తామేమీ యుద్ధనౌకలను పంపబోమని కిందటివారమే ప్రకటించిన సంగతి తెలిసిందే. నాటో సభ్యదేశాలైన స్పెయిన్, బెల్జియం, ఇటలీ, డెన్మార్క్ కూడా ఈ యుద్ధంలో పాల్గొనబోమని సంకేతాలిచ్చాయి. దీనిపై నాటో ప్రతినిధులు స్పందించారు. కూటమిలోని సభ్యదేశంపై బయటి దేశాలేవైనా దాడి చేస్తే.. అప్పుడు నాటో దేశాలన్నీ కలిసికట్టుగా పోరాడుతాయని, అదే నాటో దేశమే వేరే దేశంపై యుద్ధానికి దిగితే.. మిగతా సభ్యదేశాలు కూడా ఆ దేశంతో కలిసి దాడులకు దిగాలనే నిబంధన ఏమీ లేదని స్పష్టం చేశారు.

### నేనెప్పుడో చెప్పా..

యూకే, జపాన్, ఆస్ట్రేలియా తమ నిర్ణయాలను ప్రకటించకముందే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని తెరవడానికి మిత్రదేశాలు సహాయం చేయడంలో విఫలమైతే.. నాటో కూటమి భవిష్యత్తు చాలా చెడ్డగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు! "నాటో అని మనకి ఒక కూటమి ఉంది.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

**- శాసనసభ ప్రాంగణంలో ఘన కార్యక్రమం - తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా తెలంగాణ తల్లి**

**- బడ్జెట్ సమావేశాల తొలి రోజున ప్రత్యేక వేడుక**



**హైదరాబాద్, మార్చి 16**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ జాతి గౌరవం, నిరంతర స్ఫూర్తికి ప్రతీకగా భావించే "తెలంగాణ తల్లి" విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ప్రజల్లో ప్రత్యేక భావోద్వేగాన్ని కలిగించింది. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభ దినాన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గవర్నర్, ముఖ్యమంత్రి కలిసి అసెంబ్లీ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పునరుద్ధరించిన శాసనమండలి భవనం ఎదుట ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమం ద్వారా సాధించిన రాష్ట్ర అస్తిత్వాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలిచే చిహ్నంగా ఈ విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు.

# హన్మకొండ కలెక్టరేట్ వద్ద యువకుడి హల్‌చల్

**భూమి వివాదంపై కలెక్టరేట్ భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నం**

**ఏళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగలేదని ఆవేదన- ఎమ్మార్వో, సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**హన్మకొండ, 16 మార్చి**

హన్మకొండ కలెక్టరేట్ వద్ద ఒక యువకుడు కలకలం రేపాడు. తమ కుటుంబ భూమిని వేరే వారికి అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ కలెక్టరేట్ భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పయ్యావుల సాంబరాజు అనే యువకుడు ఈ చర్యకు పాల్పడినట్లు గుర్తించారు. తమ భూమి సమస్యపై ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో పలుమార్లు అధికారులను సంప్రదించినా ఫలితం లేకపోయిందని ఆరోపించాడు.న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తనను బెదిరింపులకు గురిచేస్తున్నారని కూడా యువకుడు ఆరోపించాడు. అధికారుల నిర్లక్ష్యంతోనే తాను ఈ స్థాయికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ ఘటన అక్కడికి వచ్చిన ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ధర్మసాగర్ ఎమ్మార్వో సదానందం, సీఐ శ్రీధర్ రావు బాధ్యులని యువకుడు ఆరోపించాడు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని



డిమాండ్ చేశాడు. తన కుటుంబ భూమి విషయంలో న్యాయం చేయాలని అధికారులను కోరాడు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. భవనం ఎక్కిన యువకుడిని కిందకు దించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నందిని సిధారెడ్డికి సాహిత్య అకాడమీ అవార్డు తెలంగాణకు గర్వకారణం : కేటీఆర్

**ప్రఖ్యాత కవికి లభించిన జాతీయ గుర్తింపు - అభినందనలు తెలిపిన కేటీఆర్**

**తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవమని వ్యాఖ్య**

**హైదరాబాద్, 16 మార్చి**





ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ నందిని సిధారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ అత్యున్నత సాహిత్య పురస్కారం నందిని సిధారెడ్డికి లభించడం తెలంగాణ సాహిత్యానికి దక్కిన గొప్ప గుర్తింపుగా కేటీఆర్ పేర్కొన్నారు. తన తరఫున మరియు పార్టీ తరఫున ఆయనకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు. ఆధునిక తెలుగు కవిత్వంలో అనేక పరిశోధనలు చేసి, తన రచనల ద్వారా సాహిత్య ప్రపంచానికి విశిష్ట సేవలు అందించారని కేటీఆర్ అన్నారు. ఆయన సాహిత్యం సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉండటంతో పాటు ప్రజల జీవితాలను ప్రతిబిం బిస్తుందని పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘాన్ని స్థాపించి తెలుగు సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కేటీఆర్ తెలిపారు. సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, అనేక మంది రచయితలకు ప్రేరణగా నిలిచారని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను తన శక్తివంతమైన పాటలు, కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించిన ప్రజాకవిగా నందిని సిధారెడ్డిని కేటీఆర్ అభివర్ణించారు. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన ఆయనకు ఈ పురస్కారం సముచిత గౌరవమని తన ప్రకటనలో పేర్కొన్నారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**ప్రముఖ కవికి లభించిన జాతీయ గుర్తింపు**

**అభినందనలు తెలిపిన కేసీఆర్- అనిమేష' కవితా సంపుటికి అవార్డు**

**హైదరాబాద్, 16 మార్చి**



కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రదానం చేసే అత్యున్నత సాహిత్య పురస్కారం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు – 2025 ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి దక్కడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డికి ఆయన అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల్లో ఏర్పడిన విచ్ఛిన్నతను కవిత్వం ద్వారా హృద్యంగా ప్రతిబింబించిన దీర్ఘ కవితా సంపుటి "అనిమేష"కు ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం గర్వకారణమని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ కవితా సంపుటి సమకాలీన సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉందని ఆయన కేసీఆర్ అన్నారు. అభిప్రాయపడ్డారు.తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా నందిని సిధారెడ్డి తన రచనల ద్వారా తెలంగాణ జీవన విధానాన్ని అక్షరబద్ధం చేశారని కేసీఆర్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల భావోద్వేగాలను తన కవిత్వంలో ప్రతిబింబింపజేసి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి సాహిత్య రంగంలో ఆయన విశేష సేవలు అందించారని కేసీఆర్ గుర్తుచేశారు. సామాజిక సమానత్వం, ప్రజా సమస్యలపై స్పందిస్తూ తన కలాన్ని సమాజానికి అంకితం చేసిన రచయితగా ఆయన నిలిచారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా నందిని సిధారెడ్డి తన సాహిత్యం, పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని కేసీఆర్ తెలిపారు. ఉద్యమ కవిగా ప్రజల్లో చైతన్యం రగిలించి తెలంగాణ ప్రజల అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. ఈ అవార్డు తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు

# జగిత్యాలలో కార్మికుల ఆందోళన

**మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన**

**ఎన్నికల సమయంలో చేసిన పనులకు పారితోషికం లేదని ఆరోపణ**

**తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్**



**జగిత్యాల, 16 మార్చి**

జగిత్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళనకు దిగారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో తమతో అదనపు పనులు చేయించుకుని ఇప్పటికీ పారితోషికం చెల్లించలేదని వారు ఆరోపించారు. బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పలు విధుల కోసం తమను వినియోగించుకున్నారని కార్మికులు తెలిపారు. అధికారులు అప్పట్లో త్వరలోనే పారితోషికం చెల్లిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఎన్నికలు పూర్తయ్యి చాలా కాలం గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఖర్చుల కింద అధికారులు సుమారు ఒక కోటి డెబ్బై లక్షల రూపాయలు చూపించారని కార్మికులు ఆరోపించారు. అయితే ఆ మొత్తంలో తమకు సంబంధించిన చెల్లింపులు మాత్రం చేయలేదని అన్నారు. తమ శ్రమకు సరైన పారితోషికం ఇవ్వకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని కార్మికులు తెలిపారు. బకాయిలు చెల్లించాలని కోరినా పట్టించుకోకపోవడంతో చివరకు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని చెప్పారు. తమకు రావాల్సిన డబ్బును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆందోళనతో మున్సిపల్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రావాలని వారు కోరుతున్నారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.

# నల్గొండ జిల్లాలో రాజకీయ సెగ

**కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య రణరంగం**

**చండూరులో ఇనుప రాడ్లు, కర్రలతో దాడులు**

**పలువురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు**

**కాంగ్రెస్ నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు**



**నల్గొండ, మార్చి 16**

నల్గొండ జిల్లా చండూరులో రాజకీయ ఉద్రిక్తతలు ఒక్కసారిగా పతాక స్థాయికి చేరుకున్నాయి. కాంగ్రెస్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదం కాస్తా పెను ఘర్షణకు దారితీసింది. ఇరు వర్గాలకు చెందిన శ్రేణులు వీధుల్లోకి వచ్చి పరస్పరం దాడులకు దిగడంతో స్థానికంగా భీతావహ పరిస్థితి నెలకొంది. ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో జరిగిన ఈ హింసాత్మక ఘటన జిల్లా రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది ఈ ఘర్షణలో ఇరు పార్టీల కార్యకర్తలు ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణారహితంగా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురు బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం అందడంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కావాలనే పథకం ప్రకారం తమపై దాడులకు తెగబడ్డారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తమ పార్టీ ఎదుగుదలను ఓర్వలేకనే ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని వారు మండిపడుతున్నారు. ముఖ్యంగా బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ, తనకు మరియు తన అనుచరులకు కాంగ్రెస్ కార్యకర్తల నుండి ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు తగిన రక్షణ కల్పించాలని మరియు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ ఘర్షణకు సంబంధించి ఇరు వర్గాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ గొడవకు కారణమైన వారిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చండూరులో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజకీయ విభేదాలు భౌతిక దాడుల వరకు వెళ్లడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చండూరులో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నప్పటికీ, అంతర్గతంగా మాత్రం ఉద్రిక్తత కొనసాగుతోంది. గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు రెండు పార్టీల ముఖ్య నేతలు ఆసుపత్రికి చేరుకుంటున్నారు. రాజకీయ ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఉదంతం జిల్లా రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు

'పవన్‌కల్యాణ్ సినిమా అనగానే కథ కూడా వినకుండా ఓకే చెప్పాను. ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి పవన్ స్టార్‌డమ్ గురించీ, పవనిజం గురించి వింటూవుండేదాన్ని. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కలలు కనేదాన్ని. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో నా కల నిజమైంది' అంటూ ఆనందం వెలిబుచ్చింది నటి రాశీఖన్నా. పవన్‌కల్యాణ్‌కి జోడీగా ఆమె నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రాశీఖన్నా మీడియాతో ముచ్చటించింది. "గబ్బర్‌సింగ్' లాగే ఇది కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇదొక ఫ్యామిలీ సినిమా. ఇందులో వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు. ఇందులో నా పాత్ర పేరు శ్లోక. మోడరన్ అమ్మాయి. కథలో ప్రాధానత్య ఉన్న పాత్ర. దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన చాలా స్మార్ట్. మాస్ పల్స్ తెలిసిన డైరెక్టర్. సాధారణంగా 120రోజులు పట్టే షూటింగ్‌ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశారు. సరిగ్గా నిద్ర కూడా పోకుండా ఈ సినిమాకోసం కష్టపడ్డారు. లొకేషన్లోనే డైలాగులు కూడా రాసిచ్చేవారు. వృత్తిపట్ల ఆయనలోని అంకితభావం నన్నెంతో ఆకర్షించింది. మేం కూడా పవన్‌కల్యాణ్ టైమింగ్స్‌కి అనుగుణంగా పగలు రాత్రి తేడా లేకుండా కొన్నిసార్లు 24గంటల షిఫ్టులు పనిచేశాం' అని తెలిపింది రాశీఖన్నా. శ్రీలీల కాంబినేషన్ సీన్స్ తనకు లేవని, ప్రతి పాత్రా దేనికదే ప్రత్యేకంగా ఉంటుందని, మైత్రీ అధినేతలు నవీన్, రవిశంకర్ సినిమాకోసం ప్రాణం పెట్టే నిర్మాతలని, బడ్జెట్ విషయంలో రాజీ పడరని, ఈ సంస్థలో మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలనుందని ఆశాభవం వ్యక్తం చేసింది రాశీఖన్నా.

# మాతృభూమిగా మారిన బ్యాటిల్ ఆఫ్ గల్వాన్




2020, జూన్ 15న గల్వాన్ వ్యాలీలో భారత్, చైనా దళాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణే ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని దర్శకుడు అపూర్వ లాఖియా తెరకెక్కిస్తున్న పానిండియా వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా నటిస్తూ, ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలావుంటే.. తాజా పరిణామాల దృష్ట్యా ఈ చిత్రం టైటిల్‌ని 'మాతృభూమి'గా మార్చారు. అలాగే ఈ సినిమాను ముందు ఏప్రిల్ 17న విడుదల చేయాలని మేకర్స్ భావించారు.కానీ ఇప్పుడు విడుదలను ఆగస్ట్‌కు వాయిదా వేశారు. ఈ విషయాలను తెలియజేస్తూ సోమవారం ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. రక్తంతో తడిసిన చెక్క దుంగ, దానికి చుట్టబడ్డ ఇనుపముళ్ల గొలుసు.. ఆ దుంగను పట్టుకొని, దాని చాటున నిలబడి తీక్షణంగా చూస్తున్న సల్మాన్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఘర్షణ సమయంలో భారత దళాలకు నాయకత్వం వహించిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంతోష్‌బాబు పాత్రను ఇందులో సల్మాన్ పోషిస్తున్నారు. చిత్రాంగదసింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అభిలాష్ చౌదరి, అంకుర్ భాటియా కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: హిమేష్ రేష్మియా.

# ఎమోషన్స్‌తో కూడిన ఏజ్‌గ్యాప్ లవ్‌స్టోరీ

తమిళ అగ్ర నటుడు సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తెలుగు పానిండియా సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. మమితాబైజు కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. 40ఏళ్ల వయసులో కూడా తన కలలను వదలకుండా ముందుకు సాగే, అంతర్జాతీయ పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్‌గా సూర్యని ఈ టీజర్ పరిచయం చేసింది. తండ్రి ప్రేమ, భావోద్వేగాలతో కూడుకున్న గాఢమైన పాత్రలో ఇందులో ఆయన కనిపించనున్నట్టు టీజర్ చెబుతున్నది. వెంకీ అట్లూరి ప్రభావవంతమైన సంభాషణలు, సూర్య నటన, కథకు కొత్తదనాన్ని జోడించిన మమితా బైజు పాత్ర టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. వయస్సు అంతరంతో కూడిన అసాధారణ ప్రేమకథ ఇదని టీజర్ చెబుతోంది. సార్, లక్కీభాస్కర్ చిత్రాల తర్వాత రానున్న ఈ వెంకీ అట్లూరి చిత్రం కచ్చితంగా ప్రేక్షకుల మనసుల్ని గెలుస్తుందని నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నిమిష్ రవి, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, సమర్పణ: శ్రీకర స్టూడియోస్, నిర్మాణం: సితార ఎంటర్‌టైన్మెట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్.

# గడపల తోరణాలే గంతులు వేసెనుగా..

కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే దృక్పథంతో హీరో కిరణ్ అబ్బవరం తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్న వైవిధ్యకథాచిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్నారు. వి.మునిరాజు దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సోమవారం ఈ సినిమా నుంచి ఓ పాటను విడుదల చేశారు. 'కొమ్మ కొమ్మలో కోయిల కూయంగ, తెల్లవారే మా పల్లె పచ్చపచ్చంగ.. ఎచ్చని ఎలుగు సీరే కట్టే సక్కంగ.. ముగ్గుల పూలు పెట్టి మెరిసే అందంగా.. గడపల తోరణాలే గంతులు వేసెనుగా.. పూవుల పరిమళాలే గాలులు వీచెనుగా.. ముస్తాబవుతున్నాదీ శివరాతిరి పండక్కి ఊరు.. చిన్నాపెద్దల్లోన మొదలయ్యేను జాతర జోరు..' అంటూ పల్లెల్లో జరిగే శివరాత్రి పర్వదినాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ, లతీష్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అక్షయ్‌రామ్ పొదిశెట్టి, సంగీతం: వంశీకాంత్ రేఖన.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103